

## ఈ నెల 17న ఏపీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ

# పర్యటన

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 08:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈనెల 17న అంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. గుంటూరులోని మంగళగిరి ఎయిమ్స్ వైద్యకళాశాల స్నాతకోత్సవానికి అమె రానున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎయిమ్స్‌లో సంబంధిత వైద్యాధికారులతో పాటు నగరపాలక, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి మంగళగిరికి చేరుకుని ఎయిమ్స్‌లోకి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గంలో అధికారికంగా చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను సంబంధిత అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని అదేశించారు. రాష్ట్రపతి పాల్గొనే సదస్సు ప్రధాన అడిటోరియాన్ని పరిశీలించి కార్యక్రమంలో పాల్గొనే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్‌ఈడీలను ముందుగానే ఏర్పాటే చేసి వాటి పనితీరును సరి చూసుకోవాలని అదేశించారు. వీఐపీలు, అధికారులు, ప్రముఖుల వాహన పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు.




## రైతుల కోసం ధరణి కొత్త యాప్,

# కొత్త చట్టం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 08:** కమిటీ నివేదిక అధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు " మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్‌ఐసీకి మార్చాం. 2020 అర్‌వోఅర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 అర్‌వోఅర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది" అని అన్నారు. గత ప్రభుత్వం వీఅర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014- 2023 మధ్య కాలంలో కేవలం 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మాత్రమే టెండర్లు పిలిచారన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివఅద్ధిని.. చేసి చూపించామని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపైనా భారాస రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్టం చేస్తామని, ఇందుకోసం 1000 సర్వేయర్ల పోస్టులను భర్తీ చేస్తామని పొంగులేటి తెలిపారు.



## సిరియాను విడిచి పారిపోయిన అధ్యక్షుడు అల్ -అస్సద్

### రెబల్స్ స్వాధీనమైన డమాస్కస్

డమాస్కస్ : సిరియా అధ్యక్షుడు బషర్ అల్ - అస్సద్ దేశం విడిచి పారిపోయినట్లు ఇద్దరు అర్మీ అధికారులు స్థానిక మీడియాకు అదివారం తెలిపారు. ఓ ప్రత్యేక విమానంలో డమాస్కస్‌ను వీడినట్లు పేర్కొన్నారు. రాజధాని డమాస్కస్‌ను తమ అధీనంలోకి తీసుకున్నామని రెబల్స్ ప్రకటించారు. డమాస్కస్‌లోని ప్రధాన కూడలిలో వేలాది మంది గుమిగూడి 'స్వేచ్ఛ' అంటూ నినాదాలు చేస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. మావారిని విడిపించి, వారి బానిస గొలుసులను తెంపి, సెడ్నాయా జైలులో అన్యాయంగా వారిని బంధించిన 'బానిస యుగం' ముగిసిందన్న వార్తను సిరియన్ ప్రజలతో పంచుకుంటామని రెబల్స్ పేర్కొన్నారు. డమాస్కస్‌లో తుపాకీ కాల్పుల శబ్దం వినిపించిందని, కాల్పులకు గల కారణం తెలియలేదని స్థానికులు తెలిపారు. రెబల్ టెర్రరిస్టులు సెంట్రల్ సిరియాలోని హోమ్స్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నాయి. వారం రోజుల్లోనే అలెప్పో, హమా నగరాలను ఉగ్రవాదులు స్వాధీనం చేసుకున్నారు. అస్సద్ 24 ఏళ్ల పాలన ముగిసినట్లు ప్రకటించారు.



## ఆ చార్జిషీట్ ను రిప్రజెంటేషన్ గా


# భావిస్తున్నాం

తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి
విమర్శిస్తూ చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు
ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విమర్శిస్తున్నారన్న పొన్నం
చార్జిషీట్ లో ప్రజా అంశాలుంటే పరిశీలిస్తామని పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 08:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది పాలనను విమర్శిస్తూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చార్జిషీట్ విడుదల చేయడం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే తమను విమర్శిస్తున్నారని, ఇప్పుడు ఏడాది పూర్తి కాగానే చార్జిషీట్ అంటున్నారని మండిపడ్డారు. అయితే, ఈ చార్జిషీట్‌ను విపక్షాలు తమకు ఇచ్చిన రిప్రజెంటేషన్‌గా భావిస్తామని అన్నారు. అందులోని అంశాలు ప్రజలకు సంబంధించినవి అయితే వాటిని పరిశీలిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, ఒక్కటే అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తల్లో.... ప్రభుత్వం ఎలా నడుస్తుంది? అంటూ పిల్లి శాపనార్థాలు పెట్టారని వెల్లడించారు. ప్రభుత్వాన్ని కూలగొడతామన్నారని, ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

## 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్న రైతులు

**ఢిల్లీ,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 08:** పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని కోరుతూ పంజాబ్ రైతులు తలపెట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం గత కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. ఇవాళ కూడా ఢిల్లీ సరిహద్దుల్లో శంభు వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ముందుకు చొచ్చుకువస్తున్న రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులకు, రైతులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు రైతులు గాయపడ్డారు. రైతులను నిలువరించేందుకు పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. రైతులు కూడా కదం తొక్కుతుండడంతో పరిస్థితి ఎటు దారితీస్తుందన్న దానిపై ఆందోళన నెలకొంది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన రైతులు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్నారు. కొందరు రైతులు గాయపడిన నేపథ్యంలో, ముందుకు వెళ్లకపోవడమే మంచిదని రైతు సంఘాల నేతలు నిర్ణయించుకున్నారు.



## బీజేపీ తీరు దేశాన్ని

# ఇబ్బందుల్లో పడేసేలా ఉంది

### కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్

ఢిల్లీ,: అమెరికా ప్రధాని మోదీని, వ్యాపారవేత్త గౌతమ్ అదానీని లక్ష్యంగా చేసుకుని భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ చేసిన అరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ స్పందించారు. అమెరికాపై బీజేపీ చేసిన అరోపణలు అ పార్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలియజేస్తున్నాయని అయన విమర్శించారు. బీజేపీ ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందన్నారు. బీజేపీకి ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే ఏమిటో అర్థం కావడంలేదనే సంగతి స్పష్టమవుతోందని, వారు పూర్తిగా చిల్లర రాజకీయాల్లో కూరుకుపోయారని శశిథరూర్ మండిపడ్డారు. బీజేపీ నేతల దగ్గర ఇతర దేశాలతో సత్సంబంధాలను కొనసాగించే లక్షణాలు లేవని విమర్శించారు. బీజేపీ నేతలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని, కీలక దేశాలతో బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మన దేశానికి ఇబ్బందికరమని చెప్పారు. భారత దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అమెరికాలోని కొన్ని శక్తులు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో కుమ్మక్కయ్యాయని ఇటీవల బీజేపీ అరోపించింది. దీనిపై అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. బీజేపీ నుంచి ఇలాంటి అరోపణలు రావడం శోచనీయమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛగా తమ దేశం మారుపేరుగా ఉందని తెలిపింది.



## నిరుద్యోగుల బాధలు చెప్పాలంటే..

## రాస్తే రామయణమంతా..

# చెప్తే భారతమంత..

### కాంగ్రెస్ ఏడాది పాలనపై హరీశ్‌రావు ఫైర్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 08:** కాంగ్రెస్ ఏడాది పాలనలో నిరుద్యోగుల బాధలు చెప్పాలంటే.. రాస్తే రామాయణమంత, చెప్తే భారత మంత అని బీఅర్ఎస్ నేత హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరుతో బీఅర్ ఎస్ ఛార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగుల రెక్కల కష్టంతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కారని తెలిపారు. అవసరం తీరాక నిర్దాక్షిణ్యంగా నిరుద్యోగుల రెక్కలు విరిచారు, డొక్కల్లో గుద్దార ని మండిపడ్డారు. బీఅర్ఎస్ సర్కారు ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలిచ్చి, ఇదంతా తన ఘనతే అని సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నడు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ అని, జాదూ క్యాలెండర్ ప్రకటించాడని విమర్శించారు. జాబ్ లెస్ క్యాలెండర్ చూసి నిరుద్యోగులు నివ్వెరపోయారని తెలిపారు. రాజుగారి దేవతా వస్త్రాల వలె అ క్యాలండర్‌లో ఉన్న ఉద్యోగాలు కాంగ్రెసోళ్లకు తప్ప మరెవరికీ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ప్రతినెల 4,000 భృతి అని ప్రియాంక గాంధీ చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. డీఎస్సీ, గ్రూప్ 2 వాయిదా వేయమంటే నిరుద్యోగుల మీద లాఠీలు ప్రయోగించిందని అగ్రహం వ్యక్తం చేశారు. సరస్వతీ నిలయమైన చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ ప్రాంతాలు, నిరుద్యోగుల అక్రందనలతో దద్దరిల్లినయని తెలిపారు. జీవో 29 రద్దు చేయమన్నందుకు వీపు విమానం మోత మోగించిందని.. నిరుద్యోగుల కళ్లల్లో దుమ్ము కొట్టిందని మండిపడ్డారు.

గురుకుల విద్యకు గ్రహణం: పదేండ్ల కేసీఅర్ పాలనలో గురుకుల విద్య గొప్పగా వర్ధిల్లిందని హరీశ్‌రావు తెలిపారు. గురుకులాల సంఖ్యను 298 నుంచి 1022 కు కేసీఅర్ పెంచారని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల పిల్లలకు అద్భుతమైన విద్య అందించిందని చెప్పారు. గతంలో పురుగులన్నం పెట్టిన హాస్టళ్లలో, సన్నబియ్యంతో చక్కని బువ్వ పెట్టిందని అన్నారు. కానీ రేవంత్ సీఎం అయిన నాటి నుంచి గురుకులాలకు గ్రహణం పట్టిందని అన్నారు. పురుగుల అన్నం, గొడ్డుకారం పెడుతున్నారని అడపిల్లలు సైతం రోడ్డెక్కారని గుర్తుచేశారు. పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, విద్యుత్ షాకులతో విద్యార్థులు అస్పత్రుల పాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. బడిలో అనందంగా పాఠాలు చదువుకోవాల్సిన పిల్లలు.. అసుపత్రుల్లో కొస ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యా శాఖల పరిస్థితి ఇంత దారుణంగా ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా రేవంత్ సాధించిన రికార్డు ఏమిటంటే.. తన నేరపూరిత నిర్లక్ష్యంతో 49 మంది గురుకుల విద్యార్థులను బలితీసుకున్నడాని.. ఎంతో మంది తల్లిదండ్రులకు తీరని గుండెకోత మిగిలించిందని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకూ అదే మొండి చెయ్యి: ఎన్నికల సందర్భంలో ప్రభుత్వ ఉద్యోగులను తమ వైపు తిప్పుకోవడం కోసం ఇష్టానుసారం రేవంత్ రెడ్డి హామీలు గుప్పించారని హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న మూడు డీఏలను తక్షణం విడుదల చేస్తామని నమ్మబలికారని తెలిపారు. 5 డీఏలకు గాను ఒక్క డీఏ ఇచ్చి పండుగ చేసుకోండి అన్నాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పీఅర్సీ ప్రకటించి అరు నెలల్లోపు సిఫార్సులను అమలు చేస్తమని మేనిఫెస్టోలో చెప్పారన్నారు. ఏడాది గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. చివరకు పీఅర్సీ అనే మాట ఉచ్ఛరించడానికి కూడా ఉద్యోగ సంఘాలు సాహసించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. పోలీసుల సరెండర్ లీవ్, టీఏ బిల్లుల కోసం పోరాటమే చేయాల్సి వస్తున్నదని చెప్పారు. 7వేల మంది రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెన్ఫిట్స్ ఎగవెట్టి, ఏడాది పాలన విజయోత్సవాలు చేసుకుంటున్న ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నామని అన్నారు. అశాలు, ఏఎన్ఎంలు, అంగన్ వాడీలు, హోం గార్డులకు ఇచ్చిన హామీలేవీ నెరవేరలేదని తెలిపారు..



అస్తమా అనేది ఒక వ్యాధి. దీని కారణంగా రోగి శ్వాస తీసుకోవడం లో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సాధారణంగా ఏదైనా వ్యాధితో బాధపడుతూ ఉన్నట్లు అయితే, రోగికి దాని చికిత్సపైఅశ ఉంటుంది. కానీ అస్తమా అనేది అటువంటి వ్యాధి, దానితో బాధపడిన తర్వాత, జీవితాంతం దానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇప్పుడు గత 50 ఏళ్లలో మొదటిసారిగా అస్తమా, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్‌తో బాధపడుతున్న రోగులకు చికిత్స చేయవచ్చు. దాని చికిత్స కోసం కొత్త పద్ధతులను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దీని ప్రభావం గేమ్ ఛేంజర్‌గా మారుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అస్తమా, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ఇన్ఫెక్షన్ చికిత్సలో మందుల వాడకం కంటే స్టెరాయిడ్ ఇంజెక్షన్ మరింత ప్రభావవంతంగా ఉంటుందని పరిశోధన చేస్తున్న శాస్త్రవేత్తల బృందం కనుగొంది. ప్రస్తుతంఅస్తమా, సిఓపిడిరోగులుఎక్కువగామందులు వాడుతున్నారు. దీని ఇంజెక్షన్‌ను ముందుగానే తీసుకుంటే, తదుపరి చికిత్స ప్రచురించబడిన ఒక కథనం ప్రకారం.. ఈ అవిష్కరణ తర్వాత ఈ వ్యాధితో బాధపడుతున్న మిలియన్ల మంది ప్రజలు దీనిని పొందవచ్చు. ఈ పరిశోధన **COPD**, అస్తమాతో బాధపడుతున్న బాధితుల కోసం గేమ్ ఛేంజర్‌గా నిరూపించబడుతుంది.

వ్యాధిలో ఇంజెక్షన్ ఎలా పని చేస్తుంది?: పరిశోధకుల అభిప్రాయం ప్రకారం.. బెన్రలిజుమాబ్ ఇంజెక్షన్ తీసుకోవడం వల్ల 'ఇసినోఫిలిక్ ఎక్ససర్బేషన్' తొలగిపోతుంది. దీని ద్వారా, ఇసినోఫిల్స్ అంటే తెల్ల రక్త కణాల సంఖ్య తగ్గుతుంది. దీంతో రోగి ఊపిరితిత్తుల్లో వాపు కూడా తగ్గుతుంది. దీని కారణంగా రోగి దగ్గు, ఛాతీ బిగుతు వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందుతాడు. గణాంకాల ప్రకారం.. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రతి సంవత్సరం రెండు మిలియన్ల మంది ప్రజలు దీనితో బాధపడుతున్నారు. సాధారణంగా, అస్తమా రోగులు స్టెరాయిడ్ మందులను ఉపయోగిస్తారు. ఈ మందులు ఊపిరితిత్తులలో వాపు నుండి ఉపశమనాన్ని అందిస్తాయి, అయితే మధుమేహం, బోలు ఎముకల వ్యాధితో బాధపడుతున్న రోగులకు హానికరం. ఈ ఔషధాల ప్రభావాల కారణంగా రోగికి సరైన చికిత్స అందించబడదు. స్టెరాయిడ్స్ తీసుకోవడం వల్ల పదే పదే అస్పత్రిలో చేరాల్సి వస్తోంది. చాలా సార్లు రోగి 90 రోజుల్లో వారికైనా సంభవించవచ్చు, సాధారణంగా ఇది పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. చిన్న శ్వాసకోశ వాయుమార్గాలలో వాపు పెరిగినప్పుడు, స్థలం కొరత ఏర్పడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2019 లో మొత్తం 262 మిలియన్ల మంది ప్రజలు అస్తమాతో బాధపడ్డారు. 4 లక్షల 55 వేల మంది మరణించారు. అస్తమా అనేది ఒక ప్రధాన అంటువ్యాధి కాని వ్యాధి. ఇది పిల్లలు, వృద్ధులు, పెద్దలను ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధి వెంటనే నయం కాదు, కానీ చాలా కాలం పాటు రోగులలో కొనసాగుతుంది. అస్తమా కారణంగా శ్వాస తీసుకోవడంలో చాలా ఇబ్బంది ఉంటుంది. దీనితో బాధపడుతున్న రోగికి నిద్రపోతున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, శ్లేష్మం అలాగే ఛాతీలో బిగుతుగా మారడం లేదా నొప్పి ఉండటం వల్ల దుమ్ము, పొగ, కాలుష్యం, అలర్జీలు మొదలైనవి ఉంటాయి.

(క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) అంటే ఏమిటి?: క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ కూడా శ్వాసకోశ వ్యాధి. సిఓపిడి ధూమపానం వల్ల వస్తుంది. ఇది శ్వాసకోశంలో వాపు కారణంగా ఉంటుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న రోగికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, కఫం, ఛాతీ బిగుతుగా ఉంటుంది.

13,000 రైళ్లను నడుపుతుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందులో 3,000 ప్రత్యేక రైళ్లు కూడా ఉన్నాయని అయన వెల్లడించారు. కుంభమేళా కోసం ఏర్పాట్లను సమీక్షించేందుకు వారణాసి నుంచి రైల్లో ప్రయాగ్‌రాజ్ చేరుకున్న కేంద్ర మంత్రి, ఈసారి కుంభమేళకు సుమారు 1.5 కోట్ల నుంచి 2 కోట్ల మంది ప్రయాణికులు రైళ్లలో నగరానికి చేరుకుంటారని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 మహాశివరాత్రి వరకు కుంభమేళా జరగనుంది. ప్రయాగ్‌రాజ్‌లోని ఈశాన్య రైల్వే, ఉత్తర రైల్వే, ఉత్తర మధ్య రైల్వే పరిధిలోని పలు స్టేషన్‌లను పరిశీలించిన అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. 'గంగా నదిపై నిర్మించిన కొత్త వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో ప్రారంభించనున్నారు. కొత్త వంతెనను కూడా పరిశీలించాను. 100 ఏళ్ల తర్వాత ఇక్కడ గంగానదిపై వంతెన నిర్మించారన్నారు. ఈసారి కుంభమేళ కోసం మొబైల్ అన్ రిజర్వ్డ్ టికెట్ సిస్టమ్(యూటీఎస్) మొదటిసారి ఉపయోగించారు. ప్రయాగ్‌రాజ్ స్టేషన్‌లోని మాస్టర్ కంట్రోల్ రూమ్‌కు లైవ్ ఫీడ్‌లను పంపడానికి ప్రతి స్టేషన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మహా కుంభ్ నగర్ నుంచి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

# గుండె ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి ?



గుండె ఆరోగ్యం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే మన శరీరంలోని అన్ని అవయవాలకు అక్సిజన్ మరియు పోషకాలు సరఫరా చేయడానికి గుండె దృష్టి ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం కొన్ని సహజమైన మార్గాలు ఉన్నాయి. ముందుగా, మంచి అహారం తీసుకోవడం అవసరం. గుండెకు హానికరమైన ఫ్యాట్లు, శక్తివంతమైన ఉప్పు మరియు చక్కెరలను తగ్గించి, పచ్చి కూరగాయలు, పండ్లు, మొత్తం ధాన్యాలు, పప్పులు, మరియు చేపలు వంటి అరోగ్యకరమైన అహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం. ఇవి గుండెను బలపరుస్తాయి మరియు రక్తనాళాలను అరోగ్యంగా ఉంచుతాయి. మరొక ముఖ్యమైన విషయం, శారీరక కార్యకలాపాల ద్వారా వ్యాయామం చేయడం. రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం చేయడం. ఉదాహరణకు నడక, యోగ, సైక్లింగ్ లేదా స్విమ్మింగ్ చేయడం గుండె అరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. వ్యాయామం రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు గుండె వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అరోగ్యకరమైన బరువు కూడా గుండె అరోగ్యానికి చాలా ముఖ్యం.అధిక బరువు గుండె మీద అదనపు ఒత్తిడి పెడుతుంది. కాబట్టి, బరువు తగ్గించేందుకు సరిగ్గా అహారం తీసుకోవడం పాటుగా శారీరక వ్యాయామం చేయడం అవసరం. మంచి నిద్ర కూడా గుండె అరోగ్యానికి ఎంతో అవసరం. రోజుకు కనీసం 7–8 గంటల నిద్ర తీసుకోవడం మనం అరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.నిద్ర పొడిగిస్తే, గుండెను రిలాక్స్ చేస్తుంది మరియు రక్తపోటు తగ్గుతుంది. నెగటివ్ అలోచనలు, ఒత్తిడి గుండెపై తీవ్ర ప్రభావాన్ని చూపవచ్చు.కాబట్టి, మానసిక శాంతి కోసం ధ్యానం చేయడం, యోగ లేదా ప్రాణాయామం వంటి అలోచనాత్మక అభ్యాసాలు చేసుకోవడం కూడా ఎంతో అవసరం.మీరు రోజువారీ జీవితంలో ఈ చిన్న మార్పులను తీసుకుంటే, మీ గుండె అరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు.

# జీవిత ప్రయాణంలో కష్టాలు మనకు నేర్పే పాఠాలు..

ప్రతి దెబ్బ నుంచి ఒక మంచి పాఠం నేర్చుకోవడం అనేది మన జీవితంలో చాలా ముఖ్యమైన అలోచన. మనం చేసే ప్రతి తప్పు లేదా ఎదుర్కొనే ప్రతి కష్టం, మనకు ఒక కొత్త బోధనను ఇస్తుంది. జీవితంలో ఎన్నో అవరోధాలు, చిక్కులు ఎదురవుతాయి. కానీ వాటి నుండి నేర్చుకునే పాఠాలు మానవ జీవితానికి విలువైనవి. మొదటిగా, మనం చేసిన తప్పులను గ్రహించడం చాలా ముఖ్యం. ప్రతి తప్పు చేయడం అనేది మనం కొత్తగా ఏదైనా నేర్చుకుంటున్నం అని అర్థం. తప్పులనుంచి ఎప్పుడూ భయపడకూడదు.

వాటిని అంగీకరించి, వాటి నుంచి ఎటువంటి పాఠాలు నేర్చుకోవాలో తెలుసుకోవాలి. ఈ విధంగా, తప్పులు మనకు బలాన్ని ఇస్తాయి, వాటి ద్వారా మనం మెరుగుపడతాం.

కష్టకాలంలో ఉన్నప్పుడు, మనం పెద్దగా అందోళన చెందకూడదు.ఏ సమయంలోనైనా కష్టాలు మనకు కొత్త అవకాశాలను ఇవ్వగలవు. ప్రతిసారీ మనం ఎదుర్కొన్న ప్రతి కష్టాన్ని ఒక విజయం గా భావించాలి. ఎందుకంటే అది మనం మరింత శక్తివంతమైన వ్యక్తిగా మారడానికి సహాయపడుతుంది.




అలాగే, మనం ఎదుర్కొన్న కష్టాలను చూసి, అనుభవాల అధారంగా నేర్చుకోవడం కూడా ముఖ్యమే.ఏదైనా అసాధ్యం అనిపించినప్పుడు, ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కొన్నాం, మనం చేసిన పనుల వలన ఏమి సాధించగలిగాము అనే విషయాలను పరిశీలించడం మనకు మేలు చేస్తుంది. ప్రతి దెబ్బ, ప్రతి కష్టంలో మనం ఒక్కొక్కసారి మరింత దృఢంగా, సానుకూలంగా మారడం సులభం అవుతుంది.చివరగా, నమ్మకంతో కూడిన జీవితంలో, ప్రతి సమస్యను అవకాశంగా తీసుకుని ముందుకు సాగితే మనం ఎలాంటి స్థితిలోనైనా విజయం సాధించవచ్చు.

# క్యాన్సర్ పనిపట్టే బంగారు ఔషధం!



### అభివృద్ధి చేసిన ఆస్ట్రేలియా వర్సిటీ, భారత పరిశోధన సంస్థలు

న్యూఢిల్లీ, : కొన్ని రకాల మొండి వ్యాధులకు అయుర్వేద వైద్య చికిత్సలో బంగారాన్ని(ఔషధాల్లో) వాడటమన్నది మన దేశంలో ఎన్నో వేల ఏండ్ల క్రితమే ఉంది. క్యాన్సర్ కణతులను అరికట్టడంలో 'బంగారం' విశిష్ట లక్షణాల్ని కలిగి ఉందని సైంటిస్టులు కూడా చెబుతున్నారు. 'యూరోపియన్ జర్నల్ అఫ్ మెడిసినల్ కెమిస్ట్రీ' నివేదిక ప్రకారం, క్యాన్సర్ కణతులపై కీమోథెరపీ కన్నా బంగారాన్ని కలిపిన ఔషధ చికిత్స మెరుగైన ఫలితాల్ని ఇచ్చినట్టు అస్ట్రేలియాకు చెందిన 'అర్ఎంఐటీ' వర్సిటీ, భారతీయ పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వీళ్లు తయారుచేసిన బంగారంతో కూడిన ఔషధం, జంతువుల్లో ట్యూమర్(క్యాన్సర్ కణతి) పెరుగుదలను 82 శాతం వరకు అడ్డుకోగలిగింది. గర్భాశయ క్యాన్సర్ చికిత్సలో 'సిస్లాటిన్'ను కీమోథెరపీ డ్రగ్‌గా వాడుతారు. దీంతో పోల్చితే బంగారాన్ని కలిపిన ఔషధం 27 రెట్లు మెరుగ్గా పనిచేసింది. క్యాన్సర్ కణాల పెరుగుదలను 'సిస్లాటిన్' 29 శాతం అడ్డుకోగా, బంగారంతో కూడిన ఔషధం 82 శాతం వరకు అడ్డుకుంది.

విశిష్ట లక్షణాలే కారణం: శుద్ధమైన బంగారంలోని రసాయన సమ్మేళనానికి స్థిరత్వం ఎక్కువ. ఈ విశిష్ట లక్షణంతో క్యాన్సర్ చికిత్సలో ఎదురవుతున్న ఔషధ నిరోధకత సమస్యను పరిష్కరించవచ్చునని సైంటిస్టులు చెబుతున్నారు. ప్రొస్టేట్ క్యాన్సర్‌కు కీమోథెరపీ డ్రగ్‌గా 'ఫిబ్రోసాఅర్కోమా'ను విరివిగా వాడతారు. అయితే క్యాన్సర్ కణాల్లో రానురాను ఔషధ నిరోధకత పెరిగింది. 'ఫిబ్రోసా అర్కోమా'కు బదులు బంగారాన్ని కలిపిన ఔషధం వాడగా.. 7.5 రెట్లు మెరుగైన ఫలితం వచ్చిందని నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ చికిత్సలో 'ప్లాటినం' అధారిత డ్రగ్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. దీనికి ప్రత్యామ్నా యంగా 'బంగారం'తో కూడిన ఔషధ చికిత్సను అభివృద్ధి చేయటంలో తాజా పరిశోధన కీలకమైన ముందడుగుగా నివేదిక పేర్కొన్నది.

# నెగెటివ్ వ్యక్తులతో ఎలా వ్యవహరించాలి?



నెగటివ్ వ్యక్తులతో వ్యవహరించడం చాలావరకు కష్టమైనది. కానీ మనసు మరియు భావోద్వేగ సంతులనాన్ని కాపాడుకోవడానికి ఇది చాలా ముఖ్యం. నెగటివ్ వ్యక్తులు తరచుగా మన శక్తిని, మన మూడ్‌ను ప్రభావితం చేస్తారు. కానీ వారిని సరిగ్గా ఎలా నిర్వహించాలో తెలుసుకోవడం మన శాంతిని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.నెగటివ్ వ్యక్తులతో మొదటిగా సరైన సరిహద్దులను ఏర్పాటు చేయడం ముఖ్యం. మీరు వారిని దూరం చేయలేకపోతే, మీరు కావలసిన స్థలంలో ఉండటానికి సర్దుబాటు చేసుకోవచ్చు. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, వారి నెగటివిటీని వ్యక్తిగతంగా తీసుకోకూడదు. నెగటివిటీ అనేది వారు ఎదుర్కొంటున్న అనుభవాల నుండి వచ్చే ఒక రకమైన ప్రతిబింబం. అది మీకు సంబంధించినది కాదు. వారు చెప్పిన మాటలు లేదా చేసే పనులు మీరు ఏ విధంగా స్పందించాలో ప్రభావితం చేయకూ డదు. వారు మీపై ఒత్తిడి పెట్టేలా మీరు అనిపించుకోకూడదు. నెగటివ్ వ్యక్తులతో మాట్లాడే సమయంలో, శాంతంగా ఉండటం మరియు సానుకూలంగా ఉండటం చాలా ముఖ్యం. మీరు నెగటివిటీకి ప్రతిస్పందించకపోతే, అది వారిని కూడా అశ్చర్యపరచి, వారికీ దానిని మర్చిపోవడంలో సహాయపడుతుంది.వారు ఎప్పుడైనా మీకు ఎటువంటి సమస్య గురించి చెప్పినప్పుడు, మీరు "అది నిజంగా కష్టం, కానీ దీనికి ఇది మంచి పరిష్కారం కావచ్చు" అని చెప్పడం వారికీ కొత్త దృష్టిని ఇవ్వవచ్చు. మీకు నెగటివ్ వ్యక్తులతో ప్రతిస్పందించాల్సిన అవసరం లేకపోతే, మీరు వారితో మీ సంబంధాలను తగ్గించవచ్చు. మీరు వారిని పూర్తిగా మీ జీవితం నుండి తొలగించకపోవచ్చు.కానీ మీరు ఎప్పుడు, ఎటువంటి పరిస్థితులలో వారితో మాట్లాడాలో ఎంపిక చేసుకోవచ్చు. అదే సమయంలో, మీరు మీకు శక్తినిచ్చే సంబంధాలపై దృష్టి పెట్టడం ముఖ్యం. అవసరమైతే, వారి పరిస్థితిని అర్థం చేసుకోవడం, ఎటువంటి ఒత్తిడి లేకుండా వారిని అదరించడం, మీరు కూడా వారి నెగటివిటీలో చిక్కుకోకుండా ఉండడంలో సహాయపడుతుంది. నెగటివ్ వ్యక్తులతో వ్యవహరించడానికి ఓర్పు, దయ మరియు సరైన సరిహద్దులను నిర్ణయించడం అవసరం.శాంతంగా ఉండడం, క్లీర్ బౌండరీలు ఉంచడం మరియు సానుకూలంగా స్పందించడం ద్వారా మీరు మీ మనసు శాంతి సేచ్చుకోగలుగుతారు.

# మాంసపు ప్రియులు జాగ్రత్త

చాలా మంది మాంసపు ప్రియులు చికెన్ ను చాలా ఇష్టంగా తింటూ ఉంటారు . ముఖ్యంగా రెస్టారెంట్స్ లలో చేసే చికెన్ అంటే చాలా ఇష్టపడుతూ ఉంటారు. కానీ వారు ఎంత నాణ్యమైన చికెన్ ని తింటున్నారో జాగ్రత్త తీసుకోవాలి.చాలా రెస్టారెంట్లు కుళ్లిపోయిన చికెన్ తో వంటలు చేస్తున్నారు. దీనివల్ల చాలామంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యం లో శుక్రవారం అక్టోబర్ 18వ రోజు జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ మరియు ఎస్‌వోటీ పోలీసులు బేగంపేట ప్రకాశ్‌నగర్ లోని బాలయ్య చికెన్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. దీనిలో 700 కిలోలకు పైగా కుళ్లిపోయిన చికెన్, ఎముకలు మరియు చికెన్ వేస్ట్ లభ్యమైంది. ఆ చికెన్ సెంటర్‌లోకి వెళ్లిన అధికారులు రిఫ్రిజిరేటర్ తెరవగానే దుర్వాసన రావడంతో చాలా అశ్చర్యపోయారు. చాలా రోజుల క్రితం నిలువ ఉంచిన చికెన్ చెడు వాసన రాకుండా రసాయనాలను ఉపయోగించారని అధికారులు తెలిపారు. మరియు చికెన్ సెంటర్ ని సీజ్ చేసి కుళ్లిపోయిన చికెన్ ను స్వాధీనం చేసుకున్నారు. చికెన్ సెంటర్ ఓనర్ ను అరెస్ట్ చేసారు. గతం లో కూడా ఈ విధముగా చాలా రెస్టారెంట్ లు కుళ్లిపోయిన చికెన్ ను



విక్రయించారు. అది పాడైపోయిన వాసన రాకుండా రసాయన చికిత్సల ఉపయోగం ముఖ్యంగా అందోళన కలిగిస్తోంది. ఎందుకంటే దీనివల్ల మాంసం వినియోగం సురక్షితం కాదని వినియోగదారులకు గుర్తించడం కష్టమ వుతుంది. ఇలాంటి సంఘటనలు పెరుగుతున్నందున ఫుడ్ సేఫ్టీ అధికారులు నగరంలో అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడా నికి తనిఖీలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

# కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

### డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య

కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య సమయ అన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి , మాజీ కేశోరాం కాంట్రాక్టు యూనియన్ ప్రెసిడెంట్ సూర సమ్మయ్య అధ్వర్యంలో పెద్దమ్మ గుడి కమ్యూనిటీ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఉమ్మడి కన్నలా మరియు రానాపూర్ నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు 4వ తేదీ బుధవారం రోజున పెద్దపల్లి లో జరిగే సభకు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఐటీ శాఖ మంత్రి.దుద్దిల్లా శ్రీధర్ బాబు మరియు మంత్రులు ఎమ్మెల్యేలు లు విచేస్తున్న సందర్భంగా,జిల్లాలో మొట్ట మొదటి సభ పెట్టడం జరుగుతుంది.కావున నిరుద్యోగ సభ కోసం నిర్వహించే ప్రోగ్రామ్ కు రానాపూర్, కన్నలా,భామ్లా నాయక్ తండా,జీడీ నగర్ గ్రామాల నుండి సుమారు 1000 మంది వరకు రావాలని చెప్పడం జరిగింది.కావున అందరు కలిసి కట్టుగా ఉండి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలనీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కన్నలా మాజి సర్పంచ్ లల్సింగ్ ,మరియు భామ్లా నాయక్ తండా మాజి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ శక్లల్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి అరకాల సతీష్,మాజి కేశోరాం కాంట్రాక్టు యూనియన ప్రధాన కార్యదర్శి అంజయ్య,వార్డ్ మెంబెర్స్ బుతాగడ్డల రమేష్,సంపంగి కుమార్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ పాషా,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్ గౌడ్, గ్రామ ప్రెసిడెంట్ బుతగడ్డల రమేష్,కన్నలా రైతు సంగం అధ్యక్షుడు గుండేటి శంకర్,రానాపూర్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్,యూత్ ప్రెసిడెంట్ రమేష్,వస్రంలి నాయక్,మల్లేష్ గౌడ్,గొట్టే సతీష్,అవునూరి శ్యామ్, గనికంటి రమేష్,మడి పెల్లి సంజీవ్,విడుగు శంకర్,రాజు,అంజి నాయక్ ,సన్నీ,షఫీ,రఫీ,కాదర్,షాదుల్,దాసరి సాగర్,శ్రీను,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు







**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** ప్రజా పాలన మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా "తెలంగాణ రైసింగ్" అనే టైటిల్ తో భారీ బ్యానర్ తో విన్నూత్న కార్యక్రమంన్ని మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ అధ్వర్యంలో ఫ్లెక్సీ తో భారీ ర్యాలీ నిర్వహించారు. అదివారం "తెలంగాణ రైసింగ్" అనే టైటిల్ తో భారీ బ్యానర్ తో విన్నూత్న కార్యక్రమంలో భాగంగా వేయి మోటార్ సైకిళ్ళతో అంబర్పేట్ తిలక్నగర్ నుండి నెక్లెస్ రోడ్ మీదుగా ఇందిరా గాంధీ స్టేట్యూ సర్కిల్ వరుకు నిర్వహించారు. అనతరం మోత రోహిత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్నరని, రేవంత్ రెడ్డి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం, తెలంగాణ రాష్ట్ర అభువృద్ధి కోసం శ్రమిస్తున్నారు. వారికి తెలంగాణ యువత తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా సాధికారికలో తెలంగాణ దేశానికి ఆదర్శం

**-ఉచిత బస్సు, సబ్సిడీపై వంటగ్యాస్ మహిళా వికాసానికి దోహదం**

**-ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**మేడ్చల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాలు దేశానికి దిశా దశ నిర్దేశిస్తూ ఆదర్శంగా మారే పరిస్థితి ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ 407, మేడ్చల్ మున్సిపాలిటీలో 177 ఇలా 584 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులతో కలిసి రూ.5 కోట్ల 90 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత బస్సు సౌకర్యం దేశంలో ఎక్కడ లేని విధంగా లక్షలాది మంది మహిళల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. అలాగే అరు గ్యారెంటీలలో భాగంగా సబ్సిడీపై అందిస్తున్న వంట గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ లాంటివి రాష్ట్రంలో గొప్పగా అమలై దేశంలోని అన్ని రాష్ట్రాలు అనుసరించే స్థాయికి వచ్చాయన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు మద్దతు ధర సక్రమంగా అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తుందని తెలిపారు.

# నేడు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు



**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, తెలంగాణ ప్రధాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు అఫీస్ లో ఉదయం 10:30 గంటలకు కేక్ కటింగ్ వేడుక ఉంటుందని, అరు దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన సోనియమ్మ.. త్యాగాలను ఈ సందర్భంగా ముఖ్య అతిధులు.. వివరించనున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, శ్రేణులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని.. ఎంపీ కార్యాలయం నుంచి అదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, యదార్థవాది,, డిసెంబర్ 8:** దమ్మపేట మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను స్థానిక ఎమ్మెల్యే జారె అదినారాయణ అదివారం పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేసి మండల ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం మారగని రమేష్ - విశాలి దంపతుల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారి పూర్ణికా శాన్వి పూర్ణికా శాన్వి ని అశీర్వదించారు. ముష్టిబండ గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ను వారి అహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**సంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** సంగారెడ్డి జిల్లా అందోల్‌లోని పలు విద్యా సంస్థల్లో రాష్ట్ర వైద్య అరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటించారు. సౌకర్యాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన మంత్రి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందోల్ నియోజకవర్గంలోని పలు విద్యా సంస్థల్లో స్థానిక ఎమ్మెల్యే, అరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అదివారం పర్యటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన మంత్రి, అక్కడి సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత అందోల్‌లోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పర్యటించిన మంత్రి, అ తర్వాత పుల్కల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను సందర్శించారు. అయా విద్యా సంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. కిచెన్‌లో ఉన్న అహార సామాగ్రిని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులకు సూచించారు. భోజనం విషయంలో ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. చలికాలం నేపథ్యంలో స్టూడెంట్స్‌కు సరిపడా దుప్పట్లు అందజేయాలని, హాస్టల్ కిటికీలు పగిలిపోయినవి ఉంటే వెంటనే రిపేర్ చేయించాలని అదేశించారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అందోల్‌ను విమెన్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి అమ్మాయిలు వచ్చి, అందోల్‌లోని విద్యా సంస్థల్లో చదువుకుంటున్నారని అయన గుర్తు చేశారు. వారికి ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై, అధికారులు, టీచర్లపై ఉందన్నారు. అన్ని విద్యా సంస్థల చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మిస్తున్నామని, నీటి, కరెంట్ సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇంటర్నల్ రోడ్లు, గ్రౌండ్, లైబ్రరీ వంటి అన్ని సదుపాయాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. సింగూరు ప్రాజెక్ట్‌ను అదివారం మంత్రి సందర్శించారు. సింగూర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తద్వారా ఈ ప్రాంత వాసులకు అహ్లాదంతో పాటు, పర్యాటకులతో ఉపాధి కూడా దొరుకుతుందన్నారు. మంత్రి వెంబడి పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం - అభివృద్ధి లక్ష్యం

**-ప్రతీ తెలుగు జర్నలిస్టు కు రూ. 20 లక్షల ప్రమాద బీమా**

**-సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రయత్నం**

**-వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు**



**గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** ఐక్యత - సంక్షేమం - భరోసా నినాదాలతో అవిర్భవించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందని అ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తెలిపారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారమహోత్సవం అదివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. గుంటూరు జిల్లా అధ్యక్షులు వాసిమల్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ అహ్మద్, కోశాధికారి వేరువ శివశంకర్ తదితరులకు మేడవరపు రంగనాయకులు నియామక పత్రాలు అందజేసి దుశ్శాలువ తో సత్కరించి, మెమెంటో అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ జర్నలిజం అంటే వృత్తి కాదు సామాజిక బాధ్యతగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం భావిస్తుందన్నారు. ఎటువంటి వేతనం లేకుండా సమాజసేవ చేసే జర్నలిస్టులకు రూ 20లక్షల ప్రమాద బీమా అందజేయడం గొప్ప పరిణామంగా వర్ణించారు. అదేవిధంగా ప్రతీ తెలుగు జర్నలిస్టుకు సొంతింటి కలను నిజం చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన సమాజానికి ఉత్తమ సేవలు అందించే నిజమైన జర్నలిస్టులు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ద్వారా ధైర్యంగా జీవిస్తారని, ఒక భరోసా కలిగి ఉంటారని తద్వారా "ఫోర్త్ ఎస్టేట్" గా పిలువబడే జర్నలిజం పూర్వ వైభవం పొందుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఎపీజేయు రాష్ట్ర అధ్యక్షులు అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమార్ రాజా, నవ్యాంధ్ర ప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు సుభాని, ఏపీ వర్కింగ్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి తదితరులు ఈ కార్యక్రమానికి విచ్చేయడం జర్నలిస్టుల ఐక్యత కు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం చేస్తున్న కృషికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. నూతన కమిటీ జిల్లా లోని తెలుగు జర్నలిస్టులు అందరికీ రూ 20లక్షల బీమా ఖచ్చితంగా అందించాలని కోరారు. అపదలో ఉన్న జర్నలిస్టులకు మేమున్నామనే భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. అన్నపురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాల పై అధారపడకుండా జర్నలిస్టుల హౌసింగ్ కో అపరేటివ్ సొసైటి ద్వారా సొంతింటి కలను సాధించుకుందాం అందుకోసం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తో కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు. మన హక్కులను సాధించుకునేందుకు మనమే పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ లకు అతీతంగా ఇటువంటి సహృద్భావ వాతావరణం కల్పించడం గొప్పవిషయం అన్నారు. కుమార్ రాజా మాట్లాడుతూ జర్నలిస్టులను ఐక్య పరచడం, రూ 20 లక్షల ప్రమాద బీమా అందించడం, సొంతింటి కోసం ప్రయత్నం చేయడం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కే సాధ్యమని, ఇప్పటి వరకు ఏ యూనియన్ ఇటువంటి కార్యక్రమాలు చేయలేదని మేడవరపు రంగనాయకులు, మరియు సంఘ సభ్యులను అభినందించారు. అనంతరం గుంటూరు జిల్లా కమిటీ అతిథులుగా హాజరైన రాష్ట్ర కోశాధికారి అర్ కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాలెంపాటి శ్రీనివాస్, వంగపాటి శివ, ఉపాధ్యక్షులు చెవుల శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు మరియు గుంటూరు జిల్లా కన్వీనర్ బోడపాటి సుబ్బారావు, వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ను మెమెంటో అందించి దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శివయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ వి సాయిశివరావు, సహాయ కార్యదర్శి బి మణికుమార్, జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ కాలేశావలి, సహాయ కార్యదర్శి ఈ భాస్కర్, గౌరవ అధ్యక్షులు డా. కట్టా హరిప్రసాద్, సలహాదారులు వీరభద్రరావు, కేవీ నారాయణ, లీగల్ అడ్వైజర్ షేక్ సుభాని, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలి

**-నేటి నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలి**

**-అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి**

**-పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదు**

**-గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో పలు సూచనలు జారీచేసిన జిల్లా కలెక్టర్**



**సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. డిసెంబర్ 15,16 న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులకు అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, డిసెంబర్ 9 నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ, బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని, హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకుని రావాలని, ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్ సెల్ఫోన్ పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి తెలిపారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదని, బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓ.ఎం.అర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓ.ఎం.అర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదని కలెక్టర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

రాయిపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లలోని కానిస్టేబుల్ వర్కల పరంధాములు, పూసల వెంకటేష్ లు హైదరాబాద్ లో జరిగే మారథాన్ లో పాల్గొనేందుకు వెళ్తుండగా గజ్వేల్ గ్రామ శివారు పాండవుల చెరువు సమీపంలో ఏదో గుర్తు తెలియని వాహనం అతివేగంగా జాగ్రత్తగా వచ్చి టక్కరి ఇవ్వగా ఇరువురి కానిస్టేబుల్ కు బలమైన గాయాలై అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసులున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గజ్వేల్ గజ్వేల్ ప్రభుత్వ అసుపత్రి మార్చురి లో ఉ





న్న మృతదేహాలను సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతి సంతాపం వ్యక్తం చేసిన పోలీస్ కమిషనర్.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లు పరంధాములు, వెంకటేష్ మృతి చెందడం బాధాకరమని, రోడ్డు ప్రమాదంలో యువకులైన ఇద్దరి కానిస్టేబుల్ కోల్పోవడం డిపార్ట్మెంట్ కు తీరనిలోటని అన్నారు. సంఘటన స్థలాన్ని పోలీస్ కమిషనర్ అనురాధ,అడిషనల్ డీసీపీ యస్, మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఇంచార్జ్, ఇన్స్పెక్టర్ సైదా, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పరంధాములు వెంకటేష్ ఇరువురు ఇరువురి కానిస్టేబుల్ ల కుటుంబ సభ్యులను పరామర్శించి రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించినందుకు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి డిపార్ట్మెంట్ తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గజ్వేల్ ఇంచార్జ్ ఏసిపి మధు, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, పోలీస్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, గజ్వేల్ మార్చురి రూమ్ వద్ద ఇరువురి మృతదేహాలపై పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి బంధువులను పరామర్శించారు.డిపార్ట్మెంట్ తరఫున అండగా ఉంటామని, అంత్యక్రియల గురించి ప్రభుత్వం తరఫున ఇరువురికి కలసి రూ. 60 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పరంధాములు స్వస్థలం పెద్దకోడూర్, వెంకటేష్ స్వస్థలం గాడి చర్లపల్లి సిద్దిపేట ఏసిపి మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, దౌల్తాబాద్ రాయపోల్ పోలీస్ సిబ్బంది బ్యాచ్ మెంట్ మిత్రులు ఇరు గ్రామాల ప్రజా ప్రతినిధులు, స్నేహితులు, చిన్ననాటి మిత్రులు గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు మృతదేహంపై పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించారు.



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** భగవద్గీత జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ అధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించబడిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలలో సూర్యాపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బహుమతులు గెలుచుకున్నారని దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్ రామాంతాపూర్ అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో నవోదయ పాఠశాలకు చెందిన మహ్మద్ అయేషా ఫాతిమా, గైగుళ్ళ హేమశ్రీ విజయం సాధించారాని తెలిపారు. గత వారం సూర్యాపేటలో ఐక్య వేదిక అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో గెలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపగా అక్కడ విజేతలుగా నిలిచారాని తెలిపారు. విద్యార్థులకు వారి తల్లితండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి వారు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వాన్ని, పార్టీని పటిష్టం చేద్దాం



**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ, ఏడాదిలోనే ప్రజల మెప్పు పొందుతున్న ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని యువజన కాంగ్రెస్ బలోపేతం చేయాలని టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్, షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు పులిమామిడి రాజేష్ గౌడ్ నేతృత్వంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల శ్రీనాథ్, టౌన్ అధ్యక్షుడు సాయి వంశీ యూత్ కాంగ్రెస్ నాయకులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందనీ షాద్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పులిమామిడి రాజేష్ గౌడ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ యువజన కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూల పవనాలు వీస్తున్నాయని, ప్రజలు జనరంజక పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజాక్షేత్రంలో ఎల్లప్పుడూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సేవకులుగా నిలిచిపోవాలని అన్నారు. కష్టపడ్డ వారికి పార్టీ గుర్తిస్తుందని పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం యువత ప్రాముఖ్యత ఎక్కువగా ఉందని వారికి ప్రత్యేక ప్రాధాన్యత పార్టీ ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ.. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగిందని తెలిపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా ఆయనను కలుసుకుందామని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్వర్యంలో నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని రాజేష్ గౌడ్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నవీన్ అజయ్, రాహుల్, ప్రవీణ్ కుమార్, లడ్డు సాయి, శీను వేణు కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు చలో హైదరాబాద్



**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** అశా వర్కర్లు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 10న చలో హైదరాబాద్ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూర్జహాన్ మాట్లాడుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు రెస్టు లేకుండా అనేక కార్యక్రమాల్లో అశా వర్కర్లు పాల్గొంటున్నారని పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తమవంతుగా సేవలు అందిస్తున్నారని వాళ్ళ చేసే సేవకు తగిన ఫలితం దక్కకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి. అసెంబ్లీ సమావేశంలో చర్చించి అశ వర్కర్లకు తగిన న్యాయం చేసి తీర్మానం చేయాలని నూర్జహాన్ పిలుపునిచ్చారు.

## ఘనంగా మల్లన్న జాతర వేడుకలు



**నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో దమ్మన్నపేట్ గ్రామంలో మల్లన్న జాతర యాదవ సంఘం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం వారు ప్రతి ఇంటి నుండి బోనం ఎత్తుకొని మల్లన్న గుడికి డప్పు వాయిద్యాలతో చేరుకున్నారు. మల్లన్న కి పూజలు నిర్వహించారు. పూలమాలలు వేసి నైవేద్యాలు అన్నప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దమన్న పేట గ్రామ ప్రజలు భక్తులు యాదవ సంఘం సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బైకు దొంగ అరెస్టు



**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** జల్సాల కోసం బైకు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వన్ టౌన్ ఎస్హెచ్ రఘుపతి ఆదివారం తెలిపారు. నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవీపేట మండలం బినోల గ్రామానికి చెందిన ప్రశాంత్ (28) జల్సాల కోసం నగరంలో బైకు దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈరోజు అతన్ని అదుపులోకి తీసుకోనీ విచరించగా బైకు చోరీల నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. నుంచి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని, రిమాండ్ కు తరలించినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. కేసును చేదించిన ఏఎస్ఐ షకీల్, కానిస్టేబుల్ గంగారం, ఉన్నతాధికారులు అభినందించారు.

## డీజిల్ను దొంగల్ని పట్టుకున్న పోలీసులు

**నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామం మరియు డిచ్పల్లి ఖిల్లా వద్దగల సెల్ టవర్ల యొక్క జనరేటర్ ల నుండి డీజిల్ ని దొంగతనం చేసిన ఇద్దరు నిందితులను పట్టుకున్నట్లు డిచ్ పల్లి పోలీసులు తెలిపారు. ఇందల్వాయి మండలానికి చెందిన తిరుమన్పల్లి గ్రామస్థులు మహమ్మద్ సమీర్, కలిగొట్ సాకలి కార్తీక్, వీరిద్దరూ మరొక మైనర్ తో కలిసి డిచ్ పల్లి మండలం, ఇందల్వాయి మండలం, జక్రాన్పల్లి మండలం, సదాశివ నగర్ మండలం ఇతర చుట్టు పక్కల మండలాలలో గల సెల్ టవర్ల యొక్క జనరేటర్ల నుండి డీజిల్ ను దొంగతనం చేసి బయట వేరే వ్యక్తులకు అమ్ముకునేవారని నిర్ధారించారు. వీరు ఇప్పటి వరకు నాలుగు మండలాలలో కలిపి అందాజ 900 లీటర్ల వరకు డీజిల్ ను దొంగిలించినారు. ఇట్టి నేరస్తులను కోర్టు యందు హాజరు పరచగా, గౌరవ కోర్టు నేరస్తులను రిమాండ్ కు తరలించనైనదని డిచ్ పల్లి ఎస్సై తెలిపారు.

## పట్టణంలో వ్యక్తి దారుణ హత్య



**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** నిజామాబాద్ నగరంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. నగరంలోని మిర్చి కంపౌండ్ లో ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్ కు చెందిన యూసుఫ్ (45) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు యూసుఫ్ తోపాటు. మరో ఇద్దరు ఓ ట్రాన్స్ పోర్టు కార్యాలయం ఎదుట ఆదివారం రాత్రి నిద్రించారు. ఆ ముగ్గురిలో యూసుఫ్ దారుణ హత్యకు గురి కాగా.. మిగతా ఇద్దరు వ్యక్తులు ఉదయం నుంచి అక్కడ కనిపించలేదు. యూసుఫ్ తో పాటు అక్కడ పడుకున్న ఇద్దరు వ్యక్తులే..యూసుఫ్ గొంతుకోసి హత్య చేసారేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రాన్స్ పోర్టు యజమాని పోలీసులకు సమాచారం అందించగా.. వన్ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి, ఎస్సై మొగులయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్ ను రప్పించారు. యూసుఫ్ తోపాటు నిద్రించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అరు గ్యారెంటీల్లో రెండు పథకాలు అమలు చేసి రికార్డు సృష్టించింది. జిల్లా సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నది. రాజన్న భక్తులకు వేగంగా దర్శనం.. వసతి కల్పించేందుకు భారీగా నిధులు మంజూరు చేసింది. సిరిసిల్ల మర నేత కార్మికుల ముప్పై ఏండ్ల కల సాకారం చేసే పనులకు శ్రీకారం చుట్టింది. నేత కార్మికులు స్వయం సమృద్ధి సాధించేందుకు నిధులు మంజూరు చేసి, చేతి నిండా పనిని అందిస్తూ ఆదుకుంటున్నది. రైతు రుణ మాఫీ, మహా లక్ష్మి పథకం కింద ఉచిత బస్సు, 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్ కు ఇప్పటిదాకా దాదాపు రూ.500 కోట్ల లబ్ది చేకూరింది.రూ. 381 కోట్ల రుణ మాఫీ.. రుణమాఫీ అంశాన్ని ప్రస్తుత ప్రజాప్రభుత్వం సుసాధ్యం చేసింది. జిల్లాలో మూడు విడుతలలో 47 వేల 977 మంది రైతులకు 381 కోట్ల 46 లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. రైతు భరోసా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. మహిళా మణులకు అభయహస్తం.. మహాలక్ష్మీ గ్యారెంటీ పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అమలు చేస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 61 కోట్ల 60 లక్షల రూపాయల విలువ గల 1 కోటి 64 లక్షల 56 వేల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు. మహిళలు ఉత్సాహ వంతంగా తమ విధి నిర్వహణకు, రాష్ట్రంలోని పుణ్య క్షేత్రాలు, పర్యాటక స్థలాలకు, బంధువులు, స్నేహితుల ఇండ్లకు ప్రయాణం చేస్తున్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించింది. మన జిల్లాలో ఇప్పటి వరకు 93 వేల 104 మంది కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 7 కోట్ల 35 లక్షల 39 వేల రూపాయల సబ్సిడీ సొమ్ము జమచేశాం. రాష్ట్రంలోని పేదలకు, వెనుకబడిన వర్గాల ప్రజల గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించింది. పథకం క్రింద మార్చి 1, 2024 నుంచి అగస్టు 10, 2024 వరకు 8 లక్షల 41 వేల 643 జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు 37 కోట్ల 50 లక్షల రూపాయలను గృహజ్యోతి క్రింద చెల్లించడం జరిగింది. మధ్య మానేరు నిర్వాసితులకు మేలు.. సొంత ఇండ్లు ఉండాలనేది ప్రతి సామాన్యుడి జీవిత కల. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. ఇండ్లులేని అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణం నిమిత్తం రూ.5 లక్షలు, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 6 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించనున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. దాదాపు రూ. 236 కోట్ల విలువైన 4,696 ఇందిరమ్మ ఇండ్లు మధ్య మానేరు నిర్వాసితులు, వేములవాడ నియోజకవర్గానికి మంజూరు చేశారు. రాజన్న అలయ అభివృద్ధికి శ్రీకారం.. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి భక్తులకు సులభంగా వేగంగా దర్శనం కల్పించేందుకు, వేములవాడ మూలవాగు మీదుగా రాజన్న అలయానికి చేరుకునేందుకు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రూ.127 కోట్ల నిధులు కేటాయించింది. దీంతో పెండింగ్ పనుల్లో వేగం పెరిగి త్వరలో పట్టణ వాసులు, భక్తులకు అందుబాటులోకి రానుంది. ట్రాఫిక్ సమస్య దూరం కానుంది. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ప్రీతి పాత్రమైన మొక్కు అయిన కోడెలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వాటి ఇబ్బందులు దూరం చేస్తున్నది. వాటికి నిలువ నీడ కల్పించేందుకు షెడ్లు దాదాపు రూ.66 లక్షలతో నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చాం. రూ. 43 లక్షలతో సీసీ ఫ్లోరింగ్, రూ.18 లక్షలతో డ్రైనేజీ, జాతర గ్రౌండ్ వద్ద ఉన్న గోశాలలో రూ. 50 లక్షలతో షెడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశాం. రూ. 35 కోట్ల అంచనాలతో అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి పూజ చేశారు.

**నెరవేరిన నేతన్నల మూడు దశాబ్దాల కల..**

సిరిసిల్లలోని నేతన్నలకు భరోసా కల్పించే చర్యలు తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుంది. సమగ్ర శిక్ష కింద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేసే ఆర్డర్లను సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు అందజేసింది. జిల్లాలోని మహిళా సంఘాల అధ్వర్యంలో కుట్టించి విద్యార్థులకు రెండు యూనిఫాంల చొప్పున పంపిణీ చేసింది. దాదాపు రూ. 28 కోట్ల 84 లక్షల విలువైన క్లాత్ ఆర్డర్లను సిరిసిల్ల నేత పరిశ్రమకు అందజేసింది. బతుకమ్మ చీరలు, ఇతర ఆర్డర్ల బకాయిలు రూపాయలు 379 కోట్లు సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెల్లించడం జరిగింది. అలాగే 66 లక్షల మీటర్ల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. సిరిసిల్ల నేత కార్మికుల మూడు దశాబ్దాల కల నెరవేరనుంది. రూ.50 కోట్లతో వేములవాడలో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసింది. 90 శాతం క్రెడిట్ పై నేత కార్మికులకు యార్న్ అందజేసి, టేస్కో అధ్వర్యంలో సరుకు సేకరించనున్నారు. త్వరలో హైదరాబాదులోని హోల్ సేల్ క్లాత్ డీలర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. 11,698 మంది కార్మికులకు త్రిఫ్ట్ కింద రూ.36 కోట్లు, నేతన్నకు 43 మంది రూ.5 లక్షల చొప్పున పంపిణి చేశారు. యారన్ సబ్సిడీ కింద రూ.37 కోట్లు చెల్లించారు.

**455 మందికి ప్రమోషన్లు.. 260 మందికి కొలువులు**

ప్రజా ప్రభుత్వం సర్కార్ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఖాళీగా పోస్టులను భర్తీ



చేసేందుకు డీఎస్సీ పరీక్షలను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించింది. ఐటీఐలను అడ్వాన్స్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నది. జిల్లాలోని 510 ప్రభుత్వ పాఠశాలల్లో 45 వేల 97 మంది విద్యార్థులు చదువుతున్నారు. 7 మోడల్ పాఠశాలలు, 13 కస్తుర్భాగాంధీ విద్యాలయాలు, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు గాను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కింద 283 పాఠశాలలను ఎంపిక చేసి త్రాగు నీరు, మేజర్, మైనర్ రిపేర్స్, టాయిలెట్ల మరమ్మతులు చేయించడం జరిగింది. ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కింద ఈ ఏడాది 4 వేల 384 మంది విద్యార్థులు చేరడం జరిగింది. అలాగే దాదాపు 136 మంది స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, బాషా పండితులు, పీఈటీల పోస్ట్ లు భర్తీ చేసి, నియామక పత్రాలు అందజేశారు. అలాగే 455 మంది టీచర్లకు ప్రమోషన్లు కల్పించారు. 124 మందిని గ్రూప్ -4 కింద ఉద్యోగాలు సాధించారు.

**సాగుకు ఊపిరి పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ ల ప్రత్యేక దృష్టి..**

జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 9 రూ.1 వేయి 180 కోట్లతో ఇప్పటి దాకా 81 శాతం పూర్తి చేశారు. మిగితా పని పూర్తి చేసేందుకు రూ.340 కోట్లు కేటాయించారు. ఈ పనులు పూర్తి అయితే సిరిసిల్ల నియోజకవర్గంలోని సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండల్లాలోని 56 వేల ఎకరాలకు, వేములవాడ నియోజక వర్గంలోని కోనరావుపేట మండలంలోని 30 వేల ఎకరాలకు సాగు నీరు అందనుంది.

కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 10..కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 10 పనులు రూ.2400 కోట్లతో 90 శాతం పూర్తి చేశారు. మిగితా పనులు పూర్తి చేసేందుకు రూ.134 కోట్లు కేటాయించారు. మానకొండూర్ నియోజక వర్గంలోని ఇల్లంతకుంట మండలానికి 15 వేల ఎకరాలు సాగులోకి రానుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 11 పనులు రూ. 2 వేల400 కోట్లతో 75 శాతం పూర్తి చేశారు. మరో రూ. 152 కోట్లతో పనులు పూర్తి చేయనుండగా, సిరిసిల్ల నియోజకవర్గంలోని సిరిసిల్ల, తంగళ్ళపల్లి మండలంలోని 32 వేల ఎకరాలు నూతనంగా, 22 వేల ఎకరాల, 10 వేల ఎకరాలు బోయినపల్లి మండలంలో ఆయకట్టు స్థిరీకరణ చేయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 12..కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 12 పనులు రూ. 3వేల200 కోట్లతో 94 శాతం పూర్తి చేశారు. మరో రూ. 50 కోట్లతో పనులు పూర్తి చేయనుండగా, సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్ మండల్లాలో 22 వేల ఎకరాలు నూతనంగా సాగులోకి రానుంది.

**100 శాతం సర్వే పూర్తి..**

భవిష్యత్తు ప్రణాళికల రచన.. ఏ వర్గం ప్రజలు ఎందరు ఉన్నారు? వారి స్థితిగతులు తెలుసుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1531 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 1,92,432 ఇండ్లు సర్వే పూర్తి చేశారు. ఆన్లైన్ లో డేటా ఎంట్రీ కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. ప్రజా పాలన కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి ప్రజాపాలనలో భాగంగా హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారం ప్రజల నుంచి రాష్ట్ర మంత్రులు అర్జీలు స్వీకరిస్తున్నారు. అలాగే మన జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్, అయా శాఖల అధికారులు హాజరై విజ్ఞప్తులు తీసుకుంటున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రత్యేక సేవా కేంద్రం ఏర్పాటు చేసి, రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలు పరిష్కరిస్తున్నాము.

400 మందికి కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్లు కల్లు గీత కార్మికులు చెట్టు నుంచి పడి ప్రమాదాల బారిన పడకుండా ఐఐటీ హైదరాబాద్ అభివృద్ధి చేసిన కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ కార్మికులందరికి ఉచితంగా అందజేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే 400 మందికి కిట్లు పంపిణి చేశారు.

**మత్స్య శాఖ**

2024-25 సంవత్సరానికి గానూ జిల్లాలోని వివిధ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 440 చెరువుల్లో 70.58 లక్షల చేప పిల్లలను 100 శాతం సబ్సిడీపై లక్ష్యానికి గాను 49.46 లక్షల పిల్లలను నీటిలో విడుదల చేశారు. పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.18 కోట్లు.. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖకు పలు రోడ్స్ నిర్మాణానికి రూ. 18 కోట్ల సీసీఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రహదారుల

నుంచి రామకిష్టాపూర్ దాకా రోడ్ నిర్మాణానికి రూ. 62 లక్షలు, గంభీరావుపేట మండలం గోరంటాల నుంచి రత్నగిరిపల్లి దాకా నిర్మాణానికి రూ. 65 లక్షలు, తంగళ్ళపల్లి మండలంలో పద్మనగర్ నుంచి మండేపల్లి నాగుల ఎల్లమ్మ అలయం దాకా రూ.2.25 కోట్లు, అర్ అండ్ రోడ్ నుంచి వృద్దుల ఆశ్రమం దాకా రూ.60 లక్షలు, వీర్నపల్లి మండలం మద్దిమల్లి నుంచి లోద్ది వయా కాశి తండా దాకా రోడ్ నిర్మాణానికి రూ. 1.14 కోట్లు, తంగళ్ళపల్లి మండలంలో ఇందిరానగర్ అంకుషాపూర్ దాకా రూ. 36 లక్షలు, బోయినపల్లి మండలం రామన్నపేట్ నుంచి లక్ష్మిపూర్ దాకా రూ.3 కోట్లు మంజూరు చేసింది.

**దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్, ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించేందుకు...**

రూ.5 కోట్ల వ్యయంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు 24 మందికి ఉద్యోగాలు ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్, ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ఆదేశాలతో రూ.2.50 కోట్ల విలువైన భూమి రాజన్న సిరిసిల్ల అధికార యంత్రాంగం కేటాయించింది. రూ.2.50 కోట్ల తో ఐఓసీఎల్ యాజమాన్యం మంజూరు చేసి బంక్ నిర్మాణాన్ని సిరిసిల్లలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట పూర్తి చేసింది. పెట్రోల్, డీజిల్ సరుకు కొనుగోలుకు రూ.20 లక్షలు జిల్లా అధికార యంత్రా%శీ%గం గ్యారంటీగా కేటాయించింది. పెట్రోల్ బంక్ సమీపంలోని దాదాపు 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్, ఒంటరి మహిళలకు ఉపాధి దొరుకుతుంది. బంక్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యుడు అది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి శాసన సభ్యులు సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ కలిసి ప్రారంబించారు.

**ఇందిరా మహిళా శక్తి..**

అడబిడ్డలను కోటీశ్వరులు గా చేయడమే లక్ష్యంగా మహిళలను మహారాణులను చేయడం కోసం "ఇందిరా మహిళా శక్తి" పేరుతో పథకానికి ప్రజా పభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని మహిళా సంఘాలలో ఉన్న 63 లక్షల మందిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా రూపొందించి, వచ్చే 5 సంవత్సరాల కాలంలో దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంటుంది.. మహిళా సంఘాల అభ్యర్థన మేరకు ప్రభుత్వం స్కూల్ యూనిఫారం కుట్టు కూలీని 50 నుంచి 75 రూపాయలకు పెంచింది. ఇప్పటిదాకా మూడు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, ఇల్లంతకుంట, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ. 3 లక్షల బ్యాంక్ రుణం అందజేసి పథకానికి శ్రీకారం చుట్టారు. మహిళా సంఘాలతో 12 రకాల వివిధ వ్యాపార, వాణిజ్య యూనిట్లు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాము.

ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో 7 వేల 959 స్వశక్తి సంఘాలకు 533 కోట్ల 83 లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 2 వేయి 729 సంఘాలకు రూ. 346 కోట్ల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగింది. స్త్రీనిధి ద్వారా 2024-25 సంవత్సరంనకు రూ. 58 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.24 కోట్ల 50 లక్షల బ్యాంక్ రుణాలు మంజూరు చేయడం జరిగింది. మహిళా శక్తి లో భాగంగా ఎంటర్ ప్రైజెస్ ద్వారా 5123 యూనిట్లు లక్ష్యం కాగా 3351 యూనిట్లు, బ్యాక్యార్డ్ పౌల్ట్రీ లో 600 యూనిట్లు లక్ష్యం కాగా 366 యూనిట్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్ లో 12 యూనిట్లు లక్ష్యం కాగా 12 యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ లో 120 యూనిట్లు లక్ష్యం కాగా 25 యూనిట్లు, మిల్క్ పార్లర్ లో 1 యూనిట్లు లక్ష్యం కాగా 2 యూనిట్లు, క్యాంటిన్ లో 4 యూనిట్లు లక్ష్యం కాగా 3 యూనిట్లు గ్రౌండింగ్ చేయడం జరిగింది. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మన జిల్లాలో 96 వేల జాబ్ కార్డులను జారీ చేసి ఉపాధి కల్పించడం జరిగింది.

**రూ.83 కోట్ల పత్తి కొనుగోలు**

జిల్లాలో సీసీఐ అధ్వర్యంలో మొత్తం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. మొత్తం 5,792 మంది రైతుల నుంచి 1,11,215 క్వింటాల్ల పత్తిని కొనుగోలు చేసి, రూ. 83 కోట్లను చెల్లించింది. రూ.414 కోట్ల విలువైన ధాన్యం సేకరణ.. 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నారు. ఇప్పటిదాకా 33,691 మంది రైతుల నుంచి 1,98,000 టన్నుల దొడ్డు, సన్న రకం ధాన్యం సేకరించారు. 5,500 టన్నుల సన్న రకం ధాన్యం సేకరించి క్వింటాలుకు రూ. 500 బోనస్ కింద మొత్తం రూ.27.88 లక్షలు చెల్లించారు.

# అభివృద్ధి పథంలో తెలంగాణ

**-తెలంగాణ కల సోనియా వల్లే సాకారం**

**-సోనియా ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి**

**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8: అసాధ్యం అనుకున్న తెలంగాణ ప్రజల అరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర అకాంక్ష కేవలం సోనియా గాంధీ దృఢ నిశ్చయం, త్యాగ నిరతి వల్లే సాధ్యమయ్యిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధనలో సోనియా గాంధీ అమూల్యమైన పాత్రను ప్రతిబింబిస్తూ సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం నారగొని రాసిన "మదర్ అఫ్ ది సాయిల్" పుస్తకాన్ని పొన్నం ప్రభాకర్ అదివారం ఘనంగా అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ సోనియా గాంధీని "తెలంగాణ దేవత" "తెలంగాణ కోసం అమె చూపిన సంకల్పం, పట్టుదల అనన్యమైనవి.. ఈ ప్రాంత ప్రజల అకాంక్షలను సాకారం చేసేందుకు సోనియా గాంధీ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ప్రతి పోరాటంలో మన అవేదన, అశల కోసం సోనియా గాంధీ అందించిన మద్దతు వెలకట్టలేనిదని, ఉద్యమ సమయంలో ఎదురైన సవాళ్లను, ప్రజల అవేదనను, పార్టీగా తీసుకున్న నిర్ణయాలను వివరిస్తూ, పొన్నం ప్రభాకర్ ఉద్యమ కాలంలో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. "తెలంగాణ ప్రజల అశయాలను సాకారం చేయడానికి సోనియా గాంధీ చూపించిన పట్టుదల తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.



కాంగ్రెస్ పార్టీ త్యాగం మరియు సోనియా గాంధీ నాయకత్వంవల్లే రాష్ట్ర కల సాకారం అయ్యిందన్నారు "తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ఎప్పటికీ మరచిపోలేము. సోనియా గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసమే అధికారం కోల్పోయినా వెనక్కి తగ్గలేదు," అని అయన అన్నారు. అలాగే సోనియా గాంధీ అశయాలను కొనసాగిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడివించడంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. "సోనియమ్మ కలల రాష్ట్రాన్ని ఇప్పుడు రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ప్రాజెక్టులు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, మహిళా సాధికారతపై దృష్టిపెట్టి సోనియా అశయాలకు అనుగుణంగా ముందుకు వెళుతున్నారు," అని పొన్నం ప్రభాకర్ అన్నారు. రచయిత సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం నారగొని తన "మదర్ అఫ్ ది సాయిల్" పుస్తకం గురించి మాట్లాడుతూ, ఇది సోనియా గాంధీకి మాత్రమే కాకుండా, కోట్లాది మంది తెలంగాణ ప్రజల కలలు, అశయాలకు అంకితమని చెప్పారు. ఈ పుస్తకానికి పరిశోధనతో పాటు సున్నితమైన రచనా శైలి ప్రధాన అకర్షణగా నిలిచింది.

# నేడు తెలంగాణలో మావోయిస్టు బంద్..!?

**-మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్..**

**-అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర పోలీసులు..**

భద్రాది, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:తెలంగాణ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిందని తెలిసింది..ఈ నెల 9న బంద్ పాటించాలంటూ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక సమీప అడవుల్లోని పోకలమ్మ వాగు దగ్గర జరిగిన పాశవిక హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అయన తన పేరుతో మీడియాకు శుక్రవారం లేఖను విడుదల చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 9వ తేదీన తెలంగాణలో బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న చెల్పాక పంచాయతీలోని ఓ వలస అదివాసీ గ్రామం లో ఏడుగురు సాయుధుల ను అధీనంలోకి తీసుకుని దగ్గరి నుంచి అతి కిరాత కంగా కాల్చి చంపారని అవేదన వ్యక్తం చేస్తారు. ద్రోహి ఇచ్చిన సమాచారం తో డిసెంబర్ 1వ తేదీన ములుగు జిల్లా. ఏటూర్ నాగారం మండలం, చెల్పాక గ్రామ పంచాయితీ అడవుల్లో పోల్ కమ్మ వాగు వద్ద తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు ఏడుగురి విప్లవకారులకు విషమిచ్చి అతి కిరాతంగా చంపారని, నవంబర్ 30వ తేదీ సాయంత్రం ఏడుగురితో వున్న మా దళం చల్పాక పంచాయితీలో ఉన్న వలస అదివాసీ గ్రామాన్ని కలిసి నమ్మిన వ్యక్తికి తినడానికి భోజనాలు ఏర్పాటు చేయమని చెప్పి ముందుగా నే పోలీసులకు అప్రోవర్‌గా మారిన ఇన్ఫార్మర్ ద్వారా భోజనంలో విషం ఇచ్చి స్పృహం కోల్పోయే లాగా చేశారని, స్పృహ కోల్పోయిన కామ్రేడ్స్‌ను పట్టుకుని చిత్రహింసలు పెట్టి తెల్లవారుజామున 4 గంటలకు అతి సమీపం నుండి కాల్చి చంపారు. శత్రువు మోస పూరిత పథకంలో చిక్కి అమూల్య మైన కామ్రేడ్స్ కురుసం మంగు అలియాస్ పాపన్న, బద్రు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు, కోటి,తో పాటు.. జెఎండబ్యాపీ డివిజన్ కమిటీ సభ్యుడు ముచాకీ అందాల్ అలియాస్ కరుణాకర్ ఇల్లెందు- నర్సంపేట్ ఏరియా కమిటీ సభ్యుడు ముచాకీ బూమే అలియాస్ జమున ఏరి యా కమిటీ సభ్యురాలు పూనెం చోటు అలియాస్ కిషోర్... రీజినల్ కంపెనీ -2 మొదటి ప్లటూన్ పార్టీ కమిటి సభ్యుడు,కర్తం కామాల్ రీజినల్ కంపెనీ-2లోని రెండవ ప్లటూన్ సభ్య డు,కామ్రేడ్ జైసింగ్ ఏటూర్ నాగారం-మహదేవ్ పూర్ ఏరియా దళం సభ్యుడు)లు ప్రాణాలర్పించారని, ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరకులకు పేరు పేరున తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుంది'తెలిపారు.



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** ప్రజాపాలన విజయోత్సవాల లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ అవిష్కరణ కార్యక్రమం ఉందని ఈ సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అదివారం కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్ లతో జూమ్ సమావేశంలో మాట్లాడుతూ ఏడాదిలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందని, మెజారిటీ ప్రజలు సంతృప్తి గా ఉన్నారని ఏడాది పాలనపై ప్రభుత్వం చేసిన సభలకి ప్రజలు లక్షలాదిగా తరలి వచ్చారని అన్నారు. రేపు ముగింపు ఉత్సవాలలో భాగంగా సచివాలయం వద్ద సాయంత్రం 4 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఉంటుందని, అ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని అయన పిలుపునిచ్చారు.

# గజ్వేల్ లో ఘోర రోడ్డు ప్రమాదం

### -రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుల్స్ మృతి..

### -తీవ్ర ధ్రిగ్బాంతికి గురైన మంత్రి పొన్నం ప్రభాకర్..



**గజ్వేల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** గజ్వేల్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుల్ లు మరణించడం తీవ్ర ధ్రిగ్బాంతికి గురి చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా పెద్దకోడూరు, గాడిచర్ల పల్లి గ్రామాలకు చెందిన వెంకటేశ్, పరందాములు దౌల్తాబాద్, రాయాపోల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. అదివారం హైదరాబాద్ లో జరిగే మారథాన్ లో పాల్గొనేందుకు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం గజ్వేల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుల్ లు మరణించడం తీవ్ర ధ్రిగ్బాంతి కి గురి చేసిందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇంత చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అ కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయింది వారికి అ దేవుడి ధైర్యాన్ని ప్రసాదించాలని, వారి కుటుంబాలకు ప్రభుత్యం అండగా ఉంతుందని మంత్రి తెలిపారు.

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



**హైదరాబాద్, యధార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** పల్నాడు జిల్లాలో అదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో చెట్టును ఓ కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురికి గాయాల య్యాయి. దీనిపై స్థానికులు పోలీ సులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్య లు చేపట్టారు. బాధితులను చికిత్స నిమిత్తం పిడుగు రాళ్ల అసుపత్రికి తరలించారు. మృతులు నెల్లూరు జిల్లా కావలి మండలం సిరిపురం వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులు తుళ్లూరి సురేష్, వనిత, యోగులు, వెంకటేశ్వర్లు అని తెలిపారు. శనివారం తెలంగాణలోని కొండగట్టు అంజనేయ స్వామి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని చెప్పారు. కొత్తకారుకు పూజలు చేయించేందుకు వీరంతా కొండగట్టుకు వెళ్లారని వివరించారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నా రు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## 5వ రోజు ఘనంగా ఉపవాస ప్రార్థనలు

### క్రైస్తవ ఉపవాసకు హాజరైన డాక్టర్ చెంగల జోసెఫ్

**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో క్రిస్మస్ పండగ ముందు జరుగు ఉపవాస ప్రార్థనలు కూడికలు ఐదవ రోజు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా డాక్టర్ చెంగల జోసెఫ్ హాజరయ్యారు. అయా గ్రామాల క్రైస్తవ సోదరులు, సోదరీమణులు అయా సంఘాల పాస్టర్లు మైలారం సంఘ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రార్థన కూడికలు మైలారం పాస్టర్ డాక్టర్ చెంగల జోసెఫ్ సమక్షంలో జరుగుతున్నాయని అని గ్రామస్థులు తెలిపారు.

స్టేషన్ల కాన్ కోర్స్ లు, ప్లాట్ ఫామ్ లపైన స్టాండీలను ఏర్పాటు చేశామని, ప్రధాన మార్గాలలో మెట్రో పిల్లర్లకు హోర్డింగ్ లను ఏర్పాటు చేసి ఈ సంవత్సరం ప్రభుత్వ విజయాలను, మెట్రో సాధిస్తున్న ప్రగతిని వివరించామని ఎన్వీఎస్ వెల్లడించారు. అందమైన విద్యుద్దీపాల అలంకరణతో ముఖ్యమైన మెట్రో మార్గాలు ప్రజలను విశేషంగా అలరిస్తున్నాయి. సంవత్సర పాలన విజయాలను ఘనంగా ప్రతిబింబించేలా హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, నేను సైతం అంటూ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొంటోంది.






# లోక కళ్యాణం కోసం అమ్మవారికి పూజలు



**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** అమ్మలగన్న అమ్మ అశీస్సులు తోడై అంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించాలని, అన్న ఎన్టీఅర్ తనయుడు నందమూరి రామకృష్ణ అకాంక్షించారు. శక్తిస్వరూపిణి, సర్వలోకాలకు అదిదేవత అయిన దుర్గామాతను శరణు వేడుతూ అదివారం బెజవాడ కనకదుర్గమ్మ అలయంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తో కలసి అమ్మకు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంద రామకృష్ణ మాట్లాడుతూ కష్టకాలంలో అమ్మను శరణు వేడితే, అన్నింటికీ పరిష్కారాలు లభిస్తాయని, లోక కళ్యాణం కోసం అమ్మవారిని పూజించడం మన పూర్వీకుల నుండి వస్తున్న సంప్రదాయం అన్నారు. గత పాలకుల వైఫల్యాలు రాష్ట్రానికి పెనుశాపంగా మారి, రాష్ట్రం మరింత వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న తరుణంలో, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ముదవహమన్నారు. ప్రజలందరి విశ్వాసం, మద్దతుతో కూటమి ప్రభుత్వం అంధ్రప్రదేశ్ను తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దగలదని అశ భావం వ్యక్తం చేశారు. అంధ్రుల అత్మగౌరవ నినాదంతో అవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్ది, రాష్ట్ర ప్రజల పట్ల తనకున్న నిబద్ధతను చిత్తశుద్ధిని చాటుకోగలదన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం అమ్మవారిని పూజించడం ద్వారా, ప్రకృతి సమతుల్యత, శాంతి, మరియు సర్వమానవుల శ్రేయస్సు సిద్ధిస్తాయని, అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుందని తన ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి పూజ ద్వారా సంపద, శాంతి, మరియు సుఖసంతోషాలు అంధ్ర ప్రదేశ్ ప్రజలందరికీ లభించాలని తన అకాంక్షను వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంగా అవిర్భవించిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజలందరి అకాంక్షలను నెరవేర్చుతూ ముందుకు సాగుతోందని, ఈ ఐదేళ్లు రాష్ట్రానికి స్వర్ణ యుగంలాగా ఉండాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పేరేపి ఈశ్వర్, అంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంరి శివరాం ప్రసాద్, వల్లూరు కిరణ్, సాయి జ్యోతి, మహేందర్ రెడ్డి, బీసీ సెల్ అధికార ప్రతినిధి అశోక్ కుమార్ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# డిసెంబర్ 16న గడ్కోల్ లో

### ఎల్లన్న స్మారక సభను జయప్రదం చేయండి



**నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు పిట్ల ఎల్లన్న 34వ స్మారక సభను గడ్కోల్ గ్రామంలో 2024 డిసెంబర్ 16న నిర్వహిస్తున్నామని న్యూ డెమోక్రసీ సబ్ కార్యదర్శి బాలయ్య ఏఐకేఎంఎస్ అర్మూర్ డివిజన్ కార్యదర్శి మార్క్స్ తెలిపారు. ధర్పల్లి మండల కేంద్రంలోని రేకులపల్లిలో పత్రిక సమావేశం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను అవిష్కరించారు. పేదింటిలోపుట్టిన ఎల్లన్న శ్రమజీవుల రాజ్యం కోసం రైతు కూలీ సంఘం నాయకుడిగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని వారు తెలిపారు. 77 ఏళ్ల స్వాతంత్ర భారతంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదని అవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడం విఫలం చెందిందని వారు అన్నారు. రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోడు భూములకు పట్టాలను ఇవ్వాలని, రుణమాఫీ మిగిలిన వారందరికీ యుద్ధ ప్రాతిపదికను జమ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమాజ మార్పు కోసం పోరాటమే ఎల్లన్నకు నిజమైన నివాళు లు అన్నారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు గంగాధర్.లక్ష్మణ్.దాసు.భూమయ్య. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ.ఎస్సీ.ఎస్టీలకు. అండగా కాంగ్రెస్ పార్టీ



నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి కి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి కి, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ బంజారా సోదరులు. మండల కేంద్రంలోని బంజర భవనం యందు ముఖ్యమంత్రి.కి ఎమ్మెల్యే.కి పాలాభిషేకం చేయడం జరిగింది సంవత్సరకాలం ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చినటువంటి అరు గ్యారెంటీ ల హామీలలో చాలావరకు హామీలను నెరవేర్చి ప్రజల గొంతు కలకై ప్రజల కొరకు చెప్పిన వాగ్దానం తూచా తప్పకుండా పాటిస్తూ ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వం బంజారా సోదరులకు వెన్నంటూ ఉండి అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తూ రైతుల రుణమాఫీ.రైతులకు 500 బోనస్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ పథకం 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక మంచి పథకాలను ప్రజలకు అందిస్తున్నటువంటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి కి, సిరికొండ మండల బంజారా సోదరులు నిజామాబాద్ రూరల్ బంజర సోదరులు వెన్నంటి ఉండి రుణపడి ఉంటారని సిరికొండ మండలం నుండి బంజర నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ నాయక్, జిల్లా కార్యదర్శి చంద్రనాయక్, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు సంతోష్ నాయక్, మాజీ జడ్పిటిసి మాన్సింగ్ నాయక్, రూరల్ యువజన విభాగం కార్యదర్శి భూపతి నాయక్, నిజామాబాద్ రూరల్ సీనియర్ నాయకులు భూక్యా సంతోష్ నాయక్, నిజామాబాద్ రూరల్ యువ నాయకులు జయరాం నాయక్. మరియు ఇతర బంజారా నాయకులు పాల్గొన్నారు, ప్రభుత్వ కార్యక్రమాలు చాలా బాగున్నాయి అని చెబుతూ హర్షించడం జరిగింది సంవత్సరకాలం పూర్తిచేసుకున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బంజర సోదరులు అనేకమంది పాల్గొన్నారు.

## 8 ఏళ్ల బాలికపై లైంగిక దాడి



**నిర్మల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 8:** నిర్మల్ మండలంలోని లక్ష్మణ్ చందాలోని ఓ గ్రామనికి చెందిన 8 ఏళ్ల బాలికపై ఓ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అలస్యంగా వెలుగులోకివచ్చింది.. శనివారం ఇంటి వద్ద అడుకుంటుండగా బొమ్మెన సాగర్(36) అమెకు మాయమాటలు చెప్పి ఇంటికి తీసుకెళ్లి చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం చిన్నారి ఏడుస్తూ ఇంటికి వెళ్లి తల్లికి చెప్పడంతో అమె పోలీసులను అశ్రయించింది. దీంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదుచేసి రిమాండ్కు తరలించారు.

# పుష్పపై నెగటివ్ ప్రచారం

## వార్నింగ్ ఇచ్చిన మైత్రీ టీం



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే సూపర్ కలెక్షన్లు రాబడుతూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. అయితే సోషల్ మీడియాలో ఈ సినిమాపై నెగిటివ్ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. కొందరూ వ్యక్తులు వారి సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులను పుష్ప 2 సినిమాలోనివి అని ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ వార్తలపై తాజాగా నిర్మాణ సంస్థ స్పందిస్తూ. ఇలాంటి పనులు చేస్తున్నవారికి వార్నింగ్ ఇచ్చింది. ఊహాజనితమైన, సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులు పుష్ప-2 చిత్రంలోనివి అంటూ కొంత మంది కావాలని సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తున్నారు. వాంటెడ్ గా కొంత మంది సినిమాపై నెగటివ్ ప్రచారం కోసం కావాలని ఇలాంటివి పోస్ట్ చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఇలాంటి పోస్టులు పోస్ట్ చెయ్యటం మానుకోకపోతే అలాంటి వారిపై చట్ట పరమైన యాక్షన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. అంటూ మైత్రి మూవీ మేకర్స్ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చింది. ఊహాజనితమైన, సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులు పుష్ప-2 చిత్రంలోనివి అంటూ కొంత మంది కావాలని సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తున్నారు. వాంటెడ్ గా కొంత మంది సినిమాపై నెగటివ్ ప్రచారం కోసం కావాలని ఇలాంటివి పోస్ట్ చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఇలాంటి పోస్టులు పోస్ట్ చెయ్యటం మానేయండి అని సూచించింది.

# ఇంకేప్పుడు నటించొద్దు అన్నారు..?



'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చుకుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సందర్భాలున్నాయి. నా రెమ్యునరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండున్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీరతాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక. ప్రస్తుతం రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ ఆమె బిజీబిజీగా ఉన్నది.






# సాయిపల్లవితో నటించాలంటే భయం



టాలీవుడ్ అగ్ర కథానాయికలలో సాయిపల్లవి ఒకరు. భానుమతి హైబ్రిడ్ పిల్లా అంటూ ఫిదా సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే కుర్రకారు మనసులను దోచుకుంది ఈ భామ. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, పడి పడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం తదితర చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమాలో నటిస్తుంది. అయితే రీసెంట్‌గా ఒక టాక్ షోలో పాల్గొన్న నాగ చైతన్య సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దగ్గుబాటి హోస్ట్‌గా చేస్తున్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోలో రీసెంట్‌గా నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చాడు. అయితే షోలో భాగంగా రానా సాయి పల్లవి గురించి అడుగగా.. చైతూ మాట్లాడుతూ.. సాయిపల్లవితో నటించాలి అన్న.. డాన్స్ చేయాలన్న భయం వచ్చేస్తది బావ (రానా). నువ్వు సాయిపల్లవితో విరాట పర్వం సినిమా చేసి ఒక్క సాంగ్ కూడా పెట్టకుండా భలే తప్పించుకున్నావు. కానీ నాకు అలా లేదు తనతో చేసేటప్పుడు నేను బానే చేస్తున్నానా అని సందేహం వస్తుంది అంటూ నాగ చైతన్య చెప్పుకొచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# పుష్ప.2కు అండగా నిలిచన జాన్వీకపూర్



అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టెల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాను ఐమాక్స్ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేయనుండగా.. ఇండియాలో కాకుండా వరల్డ్ వైడ్‌గా విడుదల చేస్తుంది చిత్రబృందం. దీనికి ముఖ్య కారణం ఇండియాన్ ఐమాక్స్‌ల్లో 'పుష్ప 2' ఉండటం. దీంతో ఇండియన్స్‌కు అసలు సినిమాలు చూడడం రాదని.. సైన్స్ ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. 'పుష్ప2' సినిమాకు మద్దతుగా నిలిచింది. జాన్వీ మాట్లాడుతూ.. 'పుష్ప 2' కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏ హాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకొచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

# హీరోయిన్‌ను పెళ్లాడిన కలర్‌ఫొటో డైరెక్టర్

కలర్ ఫొటో సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రాజ్, నటి చాందినీ రావు మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. తిరుమలలో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సుహాస్ దంపతులతో పాటు నటుడు వైవా హార్ష తదితరులు హాజరై సందడి చేశారు. సందీప్ పెళ్లికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కలర్‌ఫొటో సినిమాతో డైరెక్టర్‌గా మంచి ఫేం సంపాదించాడు సందీప్ రాజ్. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఛాయి బిస్కెట్‌లో షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ మొదలుపెట్టిన ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ డెబ్యూ సినిమాగా కలర్ ఫొటో ఓటీటీలో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. నటి చాందిని రావు విషయానికి వస్తే.. కలర్‌ఫొటో, రణస్థలి, హెడ్ అండ్ టేల్స్‌తోపాటు పలు వెబ్ సిరీస్‌లలో నటించించింది. చాందిని రావు ప్రొడక్షన్ హౌస్‌ను కూడా మెయింటైన్ చేస్తుంది. సందీప్ రాజ్ ప్రస్తుతం రోషన్ కనకాలతో సినిమా ప్రకటించాడని తెలిసిందే. ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ షురూ కానున్న ఈ చిత్రం 2025లో విడుదల కానుంది.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.